శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బీసీలకు చట్టసభలో ప్రాధాన్యం




**నెల్లూరు వైద్యం,ఏప్రిల్19, ప్రభాతవార్త** బీసీకుల గణన ప్రకారం వారికి చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించగల ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వెల్లడించారు.నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో జరిగిన బిసి ఐక్యకార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీలు అభ్యున్నతికి టిడిపి పాటుపడిందని ఏ పార్టీ కూడా బీసీలను పట్టించుకున్న దాఖలు లేవని బీద అన్నారు. బీసీల సాధికారత కోసం కార్పొరేషన్ ఏర్పాటు చట్టసభల్లో ప్రాతినిధ్యం రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.ఏ పార్టీ అధికారంలో ఉన్న కులసంఘ ప్రతినిధులు కుల సంఘ రాజకీయ పార్టీ ల నేతలు పోరాటం చేయాలన్నారు.కుల దామాషా రాజకీయ అవకాశాలు వచ్చిన విజయం సాధిచడంలో విఫలం చెందుతున్నామని బీసీలు ఐక్యంగా ఉన్న ప్పుడే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గౌతు లచ్చన్న సామాజిక వర్గం తక్కువ ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర బలమైన బీసీ నాయకుడిగా ఎదిగి ఎన్నో సేవలందించారన్నారు.టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 1931 నుంచి బీసీ కులవిభజన జరగలేదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీ కులవిభజన చేపట్టాలని డిమాండ్ చేశారు.బీసీలు ఎదుర్కొంటున్నఏ సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ రౌండ్ సమావేశంలో కుల సంఘాల నేతలు తమ సమస్యలను రౌండ్‌టేబుల్ సమావేశంలో తెలియజేశారు.బీసీ నేతలు తమ సమస్యలను వాట్సప్ ద్వా అందజేయాలన్నారు.వచ్చే ఎన్నికల్లో బీసీల సమస్యలపై మేనిఫెస్టో పొందుపరిచి వాటి అమలుకు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో సిపిఎం కాంగ్రెస్ బిజెపి నేతలు హాజరైయ్యారు.ఈ సమావేశంలో ఐదు పార్లమెంట్ పరదజలోని టిడిపి నేతలు పాల్గొన్నారు.



## టిడిపితోనే బీసీలకు అభ్యున్నతి

బీసీ ఐక్యత టిడిపితోనే సాధ్యమని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. బీసీ ఐక్య కారచరణ రౌండ్‌టేబుల్ సమావేశం పలువరు నేతలు అభిప్రాయపడ్డారు.మహాత్మా పూలే,గౌతు లచ్చన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సమావేశానికి మాజీమంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ప్రతిపక్ష రాజకీయ నేతలు, బీసీ కుల సంఘాల నేతలు పాల్గొని మాట్లాడారు.బీసీకుల అనైక్యత వల్ల స్వల్ప సంఖ్యలో ఉన్నటువంటి వర్గాలు రాజ్యాధికారాన్ని చేపట్టారని పేర్కొన్నారు.బీసీ జనాభా దేశ దేశజనాభా 60శాతం ఉంటే బలహీనవర్గాలుగా పేర్కొంటున్నారని బీసీలు అంటే బలహీనవర్గాలు సమాజికంగా రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ఉదగాల్సిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.మాజీమంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ బీసీ కులం చేపట్టాలని బీసీలకు తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.వైసీపీ సర్కారులో బీసీలపై దాడులు పెరిగిపోయాయని అక్రమ కేఉలు అరెస్టులు హత్యలు సైతం పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో కమిటీలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు.వైసీపీ అధికారంలో వచ్చియన నాలుగేళ్లలో ఇప్పటివరకు కేవలం 700కోట్లు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు.రాబోయే తెలుగుదేశం పార్టీ బీసీలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ బీసీ నిధులు 32వేల క్లో ను వైసీపీ సర్కారు దారి మళ్లిందచిందని ఆరోపించారు. సమగ్ర ప్రణాళిక బీసీల అభ్యున్నతి కోసం టిడిపి కృఇ చేస్తుందన్నారు.రజకులను చేర్పించేందుకు టిడిపి కృషి చేస్తుందన్నారు.

## చల్లనితల్లి పోలేరు ... ఆ తల్లి చలవేనమ్మ మావూరు



**కలువాయి ఏప్రిల్ 19 ప్రభాతవార్త** చల్లని తల్లి పోలేరు .... ఆతల్లి చలవేనమ్మ మావూరు అంటు మహిళలు అమ్మవారి పాటలతో పాల పొంగళ్ళు కార్యక్రమాని న్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. కలువాయిలోని హరిజనవాడ ప్రాంతంలో ఉండే పోలేరమ్మ సన్నిధానం వద్ద మంగళవారం పెద్దఎత్తున పాలపొంగళ్లు పొంగించి పోలేరమ్మకు నివేదిన సమర్పించారు. కొన్ని సంవత్సరాల తరువాత మరలా ఈకార్యక్రమం వేడుకగా నిర్వహించడంతో మహిళలు పెద్దఎత్తున పాల్గొని సాంప్రదాయ బద్ధంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు.ప్రతి ఏడాది అమ్మవారికి ఎంతో ప్రీతి కరమైన సద్ది అన్నం,రాగి అంబళి,నైవేద్య సమర్పణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆప్రాంత వాసులు తెలిపారు. కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి తోబుట్టువులైన పోలేరమ్మ తల్లి ఆప్రాంతంలో నిలవడం ఆతల్లిని దర్శించుకోవడం మా పూర్వ జన్మ శుక్రతం మహిళలు వ్యాఖ్యానించారు.



## రీసర్వే పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**బుచ్చి ఏప్రిల్ 19ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ సందర్శించారు. గ్రామంలో జరిగే రీసర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దారు సుదీర్‌కుమార్, డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్ ,ఆర్ఐ సుధా, విఆర్ఒ,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మద్యం తాగొద్దని చెప్పినందుకు పురుగుమందు సేవించి ఆత్మహత్య

**మనుబోలు,ఏప్రేల్19,ప్రభాతవార్తః** ఓభార్య భర్తను మద్యం మాన్పించే ప్రయత్నంలో చేసిన మందలింపు కాస్త వికటించింది. భార్య తిట్టిందని ఓభర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పిడూరుపాళెంలో జరిగింది.పోలీసుల కదనంమేరకు వివరాలు ఇలావున్నాయి..మండలంలోని పిడూరుపాళెం గ్రామంలోని చంబడిపాళెంలో వలమేటి వెంకటరమణయ్య అనితమ్మలు భార్య భర్తలు ఈనేపద్యంలో వెంకటరమణయ్య ఇటీవల మద్యానికి బానిసయ్యాడు ఈమద్య ఆయన ఆరోగ్యం బాగలేకపోతే డాక్టర్ వద్దకు వెళ్ళారు.డాక్టర్ పరీక్షించి మద్యం సేవించవద్దని చెప్పాడు.ఇంటికొచ్చిన కొద్ది రోజులతర్వాత డాక్టర్ మాటలు భేఖాతర్‌చేసి మద్యానికి మరలా బానిసయ్యాడు మంగళవారం రోజు మద్యం సేవించిన భర్తను భార్య అనిత ప్రశ్నించింది.దీంతో వెంకటరమణయ్య గడ్డిమందు తీసుకొని పొలాలలోకి వెళ్ళి తాగిపడిపోయాడు తెలుసుకున్న బంధువులు వెంకటరమణయ్యను నెల్లూరులోని ఓప్రవేటు ఆసుపత్రికితరలించారు.ఆక్కడ

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**ఉలవపాడు,ఏప్రిల్19, ప్రభాతవార్త** ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి సాధారణ తనిఖీలలో భాగంగా బుధవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు,ఎస్సై త్యాగరాజు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఎక్కడా లోటుపాట్లు జరగకుండా సక్రమంగా రీసర్వే చేయాలి





**రాపూరు, ఏప్రిల్19ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్‌గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన యం.హరినారాయణన్ బుదవారం రాపూరు మండలంలో విసృతంగా పర్యటించారు.ముందుగా సిద్దవరం గ్రామానికి చెరుకున్న కలెక్టర్ గ్రామంలో చెపడుతున్న భూముల రీసర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడా లోటుపాట్లు జరగకుండా సక్రమంగా రీ సర్వే చేయాలని ప్రభుత్వ నిబందనల మేరకు భూమికి హద్దు రాళ్ళు నాటాలన్నారు.అక్కడి నుండి రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు వద్ద వున్న జగనన్న లే అవుట్‌ను పరిశీలించారు. అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం చూసిన కలెక్టర్ వెంటనే జగనన్న లే అవుట్‌లో విద్యుత్,నీటి సౌకర్యం కల్పించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. బోజ్జనపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సచివాలయంలోని స్పందన రిజిస్టర్,సిబ్బంది అన్‌లైన్ అటెండెన్స్‌ను పరిశీలించారు. అక్కడ రికార్డులు సరిగా నిర్వహించడం లేదంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ పధకాలకు సంబందించిన వివరాలు తెలిపే పోస్టర్‌లు, ఆయా పధకాలకు సంబందించిన లబ్ధిదారుల వివరాల జాబితాను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.అంతకు ముందు రాపూరులోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఆయన విద్యార్ధులతో మాట్లాడారు. అలాగే నాడు,నేడు పనులు తనిఖీ చేశారు. అనంతరం కండలేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆయన అక్కడ జరుగుతున్న నాడు నేడు పనలులను పరిశీలించారు. ఈయన వెంట సర్వే లాండ్ రికార్డ్స్ ఎడి హనుమంత రావు,సమగ్ర శిక్షా ఏపిసి ఉషా రాణీ, తహాశిల్దార్ వై.సుభాషిణి,యంపీడీఓ వీర్రాజు, యంఇఓ శ్రీనివాసులు, మండల సర్వేయర్ అశోక్, ఆర్‌డబ్యూఎస్, హౌసింగ్ ఎఇలు అంజనేయులు,రామకృష్ణ, తదితరులు వున్నారు.

## రీ సర్వే మందకొడిగా ఉంది.. వేగం పెంచండి



**చేజర్ల,ఏప్రిల్19ప్రభాతవార్త:** మండలంలో రీసర్వే మందకొడిగా ఉందని ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు .బుధవారం ఆయన చేజర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ రీసర్వే కి కావాల్సిన అన్ని వనరులను సిద్ధం చేస్తామన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి గడువులోగా పనులు పూర్తిచేయాలన్నారు. జాప్యానికి గల కారణాలపై చర్చించారు. ఒక్కొక్కరు ఒక్కో రకమైన సమాధానం చెప్పుకుంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది అంతా టీమ్‌లుగా ఏర్పడి గడువులోగా పనులు పూర్తిచేయాలన్నారు .పనిచేయలేనివారు ఉంటే సెలవుపై వెళ్ళిపోవాలని అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూపరమైన అంశాలను పెండింగ్ లేకుండా పూర్తిచేసి రైతులకు సహకరించాలని సిబ్బందికి సూచించారు. తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్, రీసర్వే డిటి మొలతాటి గిరీష్, విఆర్ఒలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నూరుశాతం పన్నులు వసూలు కావాలి



**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలో నూరుశాతం పన్నులు వసూళ్లే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించి అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న పన్నుల వసూళ్ళు పూర్తిచేయాలన్నారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చూపకుండా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పంచాయతీలు చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా సంపదను సృష్టించుకుని తద్వారా పంచాయతీలను అభివృద్ధి పథంలో పయనింపజేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ చెత్త నుంచి సంపద కేంద్రాల్లో తయారయ్యే ఎరువుకు మంచి డిమాండ్ కూడా ఉందన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధికి సహకరించి సకాలంలో పన్నులు కట్టేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన కార్యదర్శికి సూచించారు. అనంతరం లేగుంటపాడు, వేగూరు గ్రామ పంచాయతీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్‌రావు, అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## యాసిడ్‌దాడిలో ముద్దాయిల్ని అరెస్ట్‌చేసిన సిఐ




**కలిగిరి,ఏప్రేల్ 19, ప్రభాతవార్త;**మండల కేంద్రమైన కలిగిరిలో ఈనెల 4వ తేదీన జరిగిన యాసిడ్ దాడిలో పాల్గొన్న ముద్దాయిల్ని బుదవారం అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరు పరచినట్లు కలిగిరి సిఐ సాంశివరావు తెలిపారు.బుదవారం కలిగిరి సర్కిల్ కార్యాలయంలో సిఐ విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 4వతేదీనకలిగిరికి చెందిన వడుగ్రుంట నాగార్జునరెడ్డి, అతని బార్య వెంకట రమణమ్మ మీద యాసిడ్ దాడి జరిగిందన్నారు. ఈ దాడి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చేసినట్లు కేసు నమోదు చేడం జరిగిందన్నారు. విచారణ చేపట్టగా కలిగిరికి చెందిన పూజారినాగేంద్ర వర్మ ఈయాసిడ్ దాడి చేయించినట్లు తమ విచారణలో తెలిందన్నారు. నాగేంద్రవర్మతమ కుటుంబలో నాగార్జునరెడ్డి కుటుంభం లేనిపోని కలతలు సృష్టించారని అందుకనే పగతో ఈ యాసిడ్‌దాడిచేయించినట్లు విచారణలో తేలిందన్నారు. యాసిడ్‌దాడిలో మొత్తం 11మంది ప్రమేయమున్నట్లు తమ విచారణలో తేలిందని 7మందిమాత్రమే దొరికి నందున వారిని అరెష్టచేసి కోర్టుకు పంపడం జరిగిందని మిగిలిన వారినికూడా త్వరలో అరెష్టచేయడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో కలిగిరి యస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు



**మర్రిపాడు, ఏప్రిల్19ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం చుంచులూరు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో రైతులసౌలభ్యంకోసం 21లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. రైతు భరోసాకేంద్రంలో దివంగత మంత్రి మేకపాటిగౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రభుత్వం ప్రతి గడపకు అందజేసిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు. గ్రామ పర్యటనలో హైలెవల్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తామన్నారు. మంచినీటి సమస్యపై కొందరు గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులను వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. గతంలో లాగా రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వారికోసం అన్ని విధాలుగా ఆలోచించి రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నారని తద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల దగ్గర నుండి ్రపభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పొందేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమం గురించి ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు అందరూ ఆశీర్వదించాలని గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# స్పందన కార్యక్రమం అమలు తీరుపై సమీక్ష



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్19, ప్రభాతవార్త** బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ హరినారాయణ్ అధికారులతో సమావేశమై జిల్లాలో స్పందన కార్యక్రమం అమలుతీరుపై సమీక్షించి పలు సూచనలు,ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా స్పందన పర్యవేక్షణ బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.స్పందన కార్యక్రమంలో వచ్చే ధరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ ఎలోకి వెళ్లకుండా సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులో గా పరిష్కరించేలా స్పందన పర్యవేక్షణ బృందం చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని ప్రభుత్వశాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత శాఖల అధికారులను పిలిపించి ధరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించేందుకు స్పందన పర్యవేక్షణ బృందం కృషి చేసి రీ ఓపెండ్ ధరఖాస్తులను తగ్గించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.స్పందనలో వచ్చే అర్జీలలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలు విశ్లేషణ చేసుకుని ఆ మేరకు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.స్పందనలో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి,జెడ్పీ సీఈవో చిరంజీవి.సిపిఓ ఎస్ రాజు, స్పందన పర్యవేక్షణ అధికారులుపాల్గొన్నారు.

## రెండవ ప్రాథమిక కేంద్రాన్ని మంజూరు చేయించాలి



**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మొత్తం 16 సచివాలయాలకు సంబంధించి 70 వేలకు పైగా జనాభా ఉన్నందున రెండవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టి పెట్టాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఇర్ఫాన్‌లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నందున ఆశించిన మేర ప్రజలకు సేవలు అందించలేకున్నామని, జనాభా ప్రాతిపదికన రెండవ పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ చలపతిరావు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, ఉన్నారు.

## కోడిపందాల స్థావరంపై దాడులు



**సైదాపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనంరాజుపల్లి గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరంపై సైదాపురం ఎస్ఐ పి .నాగబాబు బుధవారం సాయింత్రం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగాకోడిపందాలు నిర్వహిస్తున్న 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5 కోళ్లను, 3100 నగదు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వారిపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నాగబాబు హెచ్చరించారు.

## జనసేన ఆద్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి



**కలువాయి ఏఫ్రిల్ 19 ప్రభాతవార్త:** కలువాయి మండల జనసేన పార్టీ ఆద్వర్యంలో కలువాయిలోని 50 మంది నిరుపేద కుటుంబాలకురంజాన్ తోపా పంపిణి చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కార్యకర్తలు ముస్లీం పాళెంలోనిఇంటింటికి తిరిగి రంజాన్‌తోఫాను అందజేశారు. ఈ సందర ్బంగా వారు మాట్లాడుతు ముస్లీ ం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తు నెలరోజులు పాటు కొనసాగే ఉపవాసాల ప్రక్రియకుముస్లీం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పేద ముస్లీంల కుటుంబాలలో ఆనందం నింపాలని రంజాన్ తోపా అందివడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసైనికులు ఎల్లవేళలా సేవా కార్య క్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సుంకు రామకిషోర్, పువ్వాడ నరేష్ , శ్రీరాం వెంకటపతి, శ్రీరాం మనోహార్, బువన్, ముస్లీం కమీటి సభ్యులు నూరిన్, తదితరులు పాల్గోన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ చలివేంద్రం ఏర్పాటు



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** వేసవి ఉపశమన చర్యల్లో భాగంగా కావలి ఆర్డీవో శీనానాయక్ సూచనల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాలలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు తెలిపారు. కావలి ఆర్టీసి డిపోలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.రావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గంధం మాట్లాడారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వడగాల్పుల నుంచి రక్షణ పొందడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రయాణికులకు ఇటువంటి సౌకర్యం కల్పించడం ఎంతైనా అభినందనీయమన్నారు. డిబిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.రావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో తమ కళాశాల పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు దాకారపు రవిప్రకాష్, మధురాంతకం నళిని, ఒరుగంటి వెంకటేశ్వర్లు, పల్లకి లోకేశ్వరరెడ్డి, అన్నవరం హనుమాన్, బి.ఎస్.ప్రసాద్, నచికేత్, మధుసూదన్‌రెడ్డి, ఆర్టీసి అధికారులు కె.వి.ఆర్.బాబు, పెంచలయ్య, తెరమన మోహన్‌రావు, కార్మిక నాయకులు టి.జనార్దన్‌రావు, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌతులచ్చన్నకు నివాళులర్పించిన గౌడ కల్లుగీత సంఘం నేతలు



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ సర్దార్ గౌతులచ్చన్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయని గౌడ కల్లుగీత పారిశ్రామిక సంఘం నేతలు తెలిపారు. బుధవారం కావలి జాతీయ రహదారిపై వున్న లచ్చన్న విగ్రహం వద్ద ఈ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం కావలి డివిజన్ అధ్యక్షులు మోర్ల వెంకటేశ్వర్ల గౌడ్, రూరల్ అధ్యక్షులు అలపాక రవిగౌడ్, పంది వెంకయ్యగౌడ్, పెంచలయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, ఉప్పాల వెంకట్రావు గౌడ్, జంపాని కళ్యాణ్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. లచ్చన్న సేవలు కొనియాడారు.

## ఆగిఉన్న లారీని ఢీకొన్న మినీలారీ



**ఉలవపాడు, ఏప్రిల్19, ప్రభాతవార్త :** ఉలవపాడు ఉత్తర బైపాస్‌లోని జాతీయ రహదారిపై ఉన్న మన్నేటి కోట అడ్డరోడ్డు వదద ఆగి ఉన్న లారీని కావలినుండి ఒంగోలు వైపు పొగాకులోడుతో వెళ్తున్న మినీలారీ ఢీకొట్టింది. ఈఘటనలో మినీ లారీలోని డ్రైవర్ ఖాధర్‌భాషాతో పాలు ప్రయాణిస్తున్న మోహన్‌కు తీవ్ర గాయాలవ్వడంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఉలవపాడు ఎస్సై త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉప్పలపాడులో ఇఫ్తార్‌విందు



**అనంతసాగరం, ఏప్రిల్19ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడులోని మసీదులో బుధవారం రంజాన్ సందర్భంగా ముస్లిం పెద్దలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు వైసిపి సీనియర్ నాయకుడు , ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలు ఊరిబిండికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఊరిబిండి మత పెద్దలతో కలసి మసీదులో ప్రతే ఏయక ప్రనార్థనలు చేశారు. అనంతరం ఆయన మత పెద్దలతో, ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్‌విందు లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల ఎస్ఐ భోజ్యానాయక్, వైసిపి నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వర్లురెడ్డి, మహేష్‌రెడ్డి, నారసింహారెడ్డి, గుండుబోయిన ఈశ్వరయ్య, జి.వెంకటరమణ, జి.కృష్ణయ్య, ఎద్దల శ్రీనివాసులురెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, సుబ్బరాజు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వేమిరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు సిటీ, ఏప్రిల్19, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని అభిమానులుఘనంగా నిర్వహించారు. పూనూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్‌చేసి తమ ప్రియతమనేత ఎంపీ వేమిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అన్నమయ్య సర్కిల్ వద్ద చంద్రశేఖర్‌రెడ్డి సారధ్యంలో మజ్జిగచలివేంద్రం ప్రారంభించారు. నెల్లూరు ట్రంక్‌రోడ్డు ఆర్ఎస్ బ్రదర్స్ షోరూం పక్కన ఆడిటర్ సుబ్రహ్మణ్యం విజయలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమమిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రియతమనేత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సౌత్ అములూరు పాఠశాలలో ఇఫ్తార్ విందు



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్19, ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సౌత్ అములూరులో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామానుజయ్య విద్యార్థులకు, గ్రామస్తులకు ముందస్తు రంజాన్‌శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు షేక్.అహ్మద్‌భాషా మాట్లాడుతూ రంజాన్‌అనేది ఇస్లామిక్క క్యాలెండర్‌లోని తొమ్మిదివ నెల పేరు అని, ఈ నెలలో ముస్లింల పవిత్ర గ్రంధం ఖురాన్ ఆవిర్భావం జరిగిందని, అందుకు కృతజ్ఞతగా ముస్లింలు అల్లాకు కృతజ్ఞతలు తెలుపుతూ 30రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తారని, ప్రత్యేకంగా రాత్రి నమాజుతోపాటు, పేదలకు జకాత్తులు ఇస్తారని, సాయంత్రం ఉపవాస దీక్ష ముగింపు ఇఫ్తార్‌లను ముస్లిం సోదరులకు తమ మిత్రులైన హిందూ సోదరులు ఇఫ్తార్ విందులు ఇస్తారని, రంజాన్‌మాసంలోని చివరి దశకంలో గల 21, 23, 25, 27, 29రోజులు చాలా ముఖ్యమైనవని ఇందులో భాగంగా 27వ రోజున షబేఖదర్, లేదా లైలాతుల్‌ఖదర్ అంటారని ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక జాగారాలు చేస్తారని లైలాతుల్‌ఖదర్ ఆ ఘనమైన రాత్రి 1000నెలల కంటే శ్రేయస్కరమైనదని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఇఫ్తా ర్ విందు ఏర్పాటుచేసిన గిద్దలూరు కోటక్ మహేంద్ర బ్యాంక్ రిలేషన్షిప్ మేనేజర్ షేక్.అబ్దుల్ మునాఫ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సుభాషిని, కె.వసంతలక్ష్మీ, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుని సన్మానించిన ధర్మవరం

**నెల్లూరు ఏప్రిల్ 19, ప్రభాతవార్త–వైద్యం:** బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా నెల్లూరుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడుని బుధవారం నగరంలోని డీఆర్ ఉత్తమ్ హోటల్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సన్మానంలో ఆయనతోపాటు నాయకులు బాలకృష్ణచౌదరి, డాక్టర్ గణేష్‌కుమార్, మహంకాళి.వెంకటరమణయ్య, బ్రహ్మంగుప్తా, కేసీ.భాస్కర్, మునికుమార్, సిద్ధకళాచారి, మన్నార్.స్వామి, మునిశేఖర్, పి.రమేష్, కె.సుధా, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధీ పనికల్పించాలి



**సైదాపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధీ పథకంలో జాబ్ కార్డులు కలిగిన కూలీలకు ఉపాధీ పని కల్పించాలనిఎపిడి శ్రీహరిరెడ్డి తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో ప్రతి రోజు సుమారు 4 వేల మంది కూలీలకుఉపాధీ కల్పించాలని అన్నారు. కూలీల శాతం మరింత పెంచాలని తెలిపారు. కొలతల ప్రకారం పనులు కల్పించి 273 రూపాయాలు గిట్టుబాటు అయ్యే విధంగా పనులు చేయించాలని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయం 6 నుండి పది గంటల వరకు పనులు చేయించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఒ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగురాయిపురంలో సరస్వతీపూజ



**కలువాయి ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండలంలోని తెలుగురాయిపురం ఎంపిపి పాఠశాల (ఎస్‌సి) నందు బుధవారం భక్తి శ్రద్దలతో సరస్వతీపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణా ఆద్వర్యంలో వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ వద్దెబోయిన రమణమ్మ, ఎంపిటిసి వద్దెబోయిన ప్రభావతి వ్యవహారించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతు విద్యార్థులందరు పరీక్షలు బాగా రాయాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు, వద్దిబోయిన చెంచురెడ్డి, వి.వినోద్‌రెడ్డి, పేరెంట్స్ కమీటి చైర్మన్ గుంజి చెంచురత్నం, ఉపాధ్యాయులు ఆర్‌వి కృష్ణారెడ్డి, బి వినోద్, అల్లూరు బాస్కర్, కె మోహన్, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ప్రవాస భారతీయుల దాతృత్వంతో పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రవాస భారతీయుల దాతృత్వంతో కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు బుధవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న దయానా బ్యూటీ పార్లర్ అధినేత దొరసాని చేతుల మీదుగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడుతూ కుట్టు శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందిన మహిళలు ప్రవాస భారతీయుల సహకారంతో కుట్టు మిషన్లు అందజేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. జన్మభూమి మీద వున్న మమకారంతో ఎక్కడో దూరంగా వున్న శశికాంత్, సురేష్, శ్రీకాంత్, ఫణీంద్ర, శ్రీనివాసరావు, రవికుమార్, ఆదిత్య, సతీష్‌లు కుట్టుమిషన్లు అందజేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కమల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నీవే జగనన్న...ఇంటింటికి స్టిక్కర్లు



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు కావలి పట్టణ 33వ వార్డులో మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ వార్డు మాజీ కౌన్సిలర్, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తెలిపారు. బుధవారం ఇంటింటికి జగనన్న స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ వార్డులో నాలుగేళ్ళ జగనన్న పాలనపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, కందిశెట్టి రాఘవేంద్ర, రాగం రమాదేవి, చిల్లర నరసింహారావు, వాలంటీర్లు దారా శ్రీకాంత్, బక్కా రాహుల్, గృహ సారధులు బైరవరపు సునీత, దారా సునీత, కాసా విజయ్, దంతంశెట్టి సుబ్రమణ్యం, డాక్టర్ మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది పనులను పరిశీలించిన ఎంపిడిఒ



**మర్రిపాడు, ఏప్రిల్19ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం అల్లంపాడులో జరుగుతున్న ఉపాది పనులను బుధవారం మర్రిపాడు ఎంపిడిఒ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రోజుకు 272రూపాయలు పొందే విధంగా కొలతలు ప్రకారం పనులు చేసుకోవాలని ఆయన తెలిపారు. వేసవితాపాన్ని తట్టుకునేందుకు వీలుగా మంచినీటిని తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉదయాన్నే వచ్చి పనులు చేసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే ఓఆర్ఎస్ ప్యాకెట్ ఒక లీటరు నీటిలో వేసుకొని తాగాలని అలసటకు గురైన వారు కొంచెంసేపు పనిదగ్గర ఏర్పాటు చేసిన టెంట్‌కింద సేదతీరాలన్నారు. నాణ్యతాప్రమాణాలు పాటించి పనులు చేయాలని ముందుగా కొలతలు తీసుకొని పనులు చేసుకోవాలన్నారు. పని ప్రదేశంలో టెంట్ , మందు కిట్‌బాక్స్ ఏర్పాటు చేసి కూలీలకు పనికలిప ంచే విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్న క్షేత్ర సహాయకుడు ఎస్.తిరుపతిని అభినందించారు .

## 'సనాతన' ఫౌండేషన్ వారిచే గొడుగులు పంపిణీ



**వింజమూరు, ఏప్రిల్19ప్రభాతవార్త:** సనాతన సేవా ఫౌండేషన్ సహకారంతో బుధవారం కలిగిరి, వింజమూరు బస్టాండు సెంటర్లలో చిరువ్యాపారం చేసుకుంటు పొట్ట కూటికోసం ఎండకు ఉంటున్న వారికోసం సనాతన ఫౌండేషన్ సభ్యులు బి.నారాయణరావ్ ఆధ్వర్యంలో ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరావ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ఫౌండేషన్‌వారు ప్రతి నెలా ఉదయగిరి నియోజకవర్గంలో 50ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కింద అవసరమైన సామాగ్రిని అందిస్తునా ్నరన్నారు. నేడు చిరువ్యాపారులకు గొడుగులు అందజేయడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో మేకపాటి మాల్యాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెగచర్లలో తాగునీటి సమస్య తీర్చాలని కేంద్రమంత్రికి వినతి



**రాపూరు, ఏప్రిల్19ప్రభాతవార్త:** తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వున్న వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు మండలంతెగచర్ల గ్రామంలో తాగు నీటి ఎద్దడిని తీర్చాలంటూ కేంద్ర కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర మోషన్ మంత్రి శ్రీదేవ్ సింగ్‌చౌహాన్‌కి వెంకటగిరి నియోజకర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు ద్వారా రాపూరు మండలబిజేపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య బుదవారం వినతి పత్రం సమర్పించారు. తిరుపతిలో ఎస్.ఎస్.ఆర్ నాయుడుద్వారా కేంద్ర మంత్రి శ్రీదేవ్ సింగ్ చౌహాన్ కలసిన ఆయన గ్రామంలోని ఎస్.టీ, బి.సి కాలనీలో తాగునీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య తీర్చేందుకు ఓవర్‌హెడ్ ట్యాంకు నీర్మాణం చేసి పైపు లైను ద్వారా నీరు అందించిప్రజల దాహార్తిని తీర్చాలని ఎస్.ఎస్.ఆర్ నాయుడు కేంద్ర మంత్రిని కోరారు. అందుకు స్పందించిన కేంద్రమంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్.ఎస్.ఆర్ నాయుడుకు హామీ ఇచ్చారు.

## పేదలకు రంజాన్ తోఫా పంపిణీ



**రాపూరు, ఏప్రిల్19ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేదలకు చీరలను తిరుపతి పార్లమెంటు జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు, షేక్ ముక్తియార్, ఆయన సోదరుడు హైదరాబాదు లైటింగ్ అధినేత షేక్ రియాజ్ భాషాతో కలసి పంపిణీ చేశారు. బుదవారం రాపూరులోని ఆయన నివాసం వద్ద ఈ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఏడాది రంజాన్ మాసంలో పేదలకు బట్టలు పంపిణీ చేయడం తమకు అలవాటని తెలిపారు. ఇటువంటి మంచికార్యక్రమం ప్రతి ఒక్కరి మనస్సులో కలగాలని ఆ భగవంతుని ప్రార్థించుచున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోదాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ఆసుపత్రిలో అవగాహన



**రాపూరు, ఏప్రిల్19ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆసుపత్రిలోని సిబ్బందికి రాపూరు అగ్నిమాపక సిబ్బందిఅవగాహనా కల్పించారు. జాతియ అగ్నిమాపక వారోత్స వాలలో బాగంగా బుదవారం రాపూరులోని ప్రభుత్వ సామాజికఆరోగ్య కేంద్రం అసుపత్రితో, పట్టణంలోని విమోచా ఆసుపత్రిలోని సిబ్బందికి అగ్నిమాపక శాఖాధికారి కుప్పయ్య ఆధ్వర్యంలో ఈ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు మంటలు ఎత్తుకున్నప్పుడు, విద్యుత్ షార్ట్ షర్క్యూట్ జరిగినపుడు ఏవిదంగామంటలను ఆదుపు చేయాలన్న విషయాలపై సిబ్బంది డెమో ద్వారా ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. ఈకార్యక్రమంలో రాపూరుఅగ్నిమాపక సిబ్బంది, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య కేసులో ఏడుగురు నిందితులు అరెస్ట్

**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన పైడి ప్రియాంక అనే వివాహిత ఆత్మహత్య కేసుకు సంబంధించి ఏడు మంది నిందితుల్ని బుధవారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చినట్లు బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో భర్త పైడి హర్షతో పాటు మరో ఆరుగురు వున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## జెండాదిబ్బలో ముమ్మరంగా మానమ్మకం నువ్వే జగన్



**సంగం ఏప్రిల్ 19 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో సచివాలయ కన్వీనర్ కరకంబాకం శంకరయ్య, గ్రామ సర్పంచ్ కరకంబాకం పద్మమ్మ, విద్యాకమీటి చైర్మన్ దొర్నాదుల మాదవ్ ఆద్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఆత ్మకూరు శాసనసభ్యుల మేకపాటి విక్రమ్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, ఆదేశాల మేరకుఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని అన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని అన్నారు. ఈ సందర్బంగా ప్రజల అనుమతితో వారి ఇంటికి స్టికర్లు, వాలి సెల్‌పోన్‌కి స్టికర్లు వేయడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో గృహసారదులు, వైసిపి నాయకులున్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



**సైదాపురం ఏప్రిల్ 19 ప్రభాతవార్త** మండలంలో నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల భవన నిర్మాణ పనులు మరమ్మత్తులు వేగవంతం చేయాలని ఎంపిడిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని చాగ ణంరాజుపాళెం గ్రామంలోని ఎంపిపిఎస్ భవన నిర్మాణ పనులు పరిశీలించి అనంతరం సైదాపురంలోని జ డ్‌పి హైస్కూల్ నందుమనబడి -నాడునేడు గృహ నిర్మాణ పనులపై పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వెల్ఫేర్ ఎడు య్కేషనల్ అసిస్టెంట్లకు సంబంధిత ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాడు-నేడు ద్వారా పాఠశాల నిర్మాణపనులు మరమ్మత్తులు మరింత వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఎప్పటికప్పుడు పనులు పరిశీలించి వాటి పురోగతిపై వివరాలు అందించాలని తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవగాహన



**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 ప్రోగ్రాం క్రింద గ్రామ పంచాయతీలలో సర్వే చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసే విషయమై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల ఇవోపిఆర్‌డి సి. హెచ్. శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీరాజ్ శాఖ నుంచి రిసోర్స్ పర్సన్ మమత హాజరై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.

## బాలబాలికలకు ఆటల పోటీలు



**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా కొండబిట్రగుంట గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠ శాలలో బుధవారం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎ న్.రెడ్డి తెలిపారు. గత ఐదు రోజుల నుండి ఆ గ్రామంలో ఆర్ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహిస్తుండటం తెలిసిందే. ఆటల పోటీల్లోని విజేతలకు పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఎన్ఎ స్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్‌లు బహుమతులు అందించారని తెలిపారు.

## పిబిఆర్ విట్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** కావలి పట్టణం పిబిఆర్ విట్స్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా పని చేస్తున్న రావి స్రవంతికి డాక్టరేట్ లభించింది. 'ఎఫిషియంట్ ఇమేజ్ అనాలసిస్ ఫర్ విజన్ బేస్ట్ స్కిమింగ్ ఆఫ్ ఫ్లోటింగ్ వీడ్స్ ఇన్ ఇన్ల్యాండ్ వాటర్ బాడీస్' అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ ఎ.ఎస్.వి.శర్మ పర్యవేక్షణలో ఆమె అధ్యయనం చేశారు. దీంతో అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ వారు స్రవంతికి డాక్టర్ ప్రదానం చేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వీవోఏలకు చీరల పంపిణీ



**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పొదుపు సంఘాల అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వీవోఏలకు బుధవారం స్థానిక పీవీ ఆర్ కళాయణ మండపంలో జరి గిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో వీ వోఏలకు నల్లపరెడ్డి శ్రీనివాసులురె డ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా చీరల ను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పొదుపు సంఘాలను మరింత బ లోపేతం చేసే లా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులోని సభ్యులంతా అక్షరాస్యులు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం ట్రస్టు ద్వారా వారికి చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎం సీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గొల్లపల్లి విజయ్‌కుమార్ పడు గుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, శౌరీ, ఉన్నారు.

## రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డియే



**పోతిరెడ్డిపాలెం( కోవూరు,) ఏప్రిల్ 18ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి అధికార పీఠం ఎక్కడం ఖాయమని మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కోవూరు మండలం పోతి రెడ్డి పాలెం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎన్.శ్రీవాణి మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాయని, ప్రజలు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. తిరిగి కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు ఇప్పటికే నిర్ణయించారన్నారు. మండల సేవాధళ్ అధ్యక్షుడు జి. మల్లికార్జున, సచివాలయ కన్వీనర్ ఏ. రాజా, పార్టీ నాయకులు ఎన్. శ్రీను, అంజాద్, జి. సుజని, బి. సునీత, తదితరులు ఉన్నారు.


**పాటూరు గ్రామ పంచాయితీ కార్యాలయం**
**కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**

ఆర్.ఓ.సి.నెం.03/2023 తేది :14-04-2023

**టెండరు ప్రకటన**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలము, పాటూరు గ్రామ పంచాయితీ 2023-24 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్‌లో తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్‌లో పాల్గొనదలచిన వారు తేదీ :21-04-2023 శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు పాటూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3-30 గం॥లకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దరవత్తులు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. దరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర విషయములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకోవలసినదిగా తెలియజేయడమైనది.

| వ.నెం. | టెండరు వివరములు | దరావత్తు |
|---|---|---|
| 1. | తేది : 01-04-2023 నుండి 31-03-2024 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతినిత్యం (3) మందిని, విద్యుత్ దీపముల నిర్వహణకు(2) మందిని, రక్షిత మంచినీటి సరఫరా (2) మందిని చొప్పున మొత్తం (7) మందిని నెలసరి వేతనముతో పని చేయుటకు ఒక నెల మొత్తమునకు వేతన రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు. (షరతులు వర్తించును).GO MS No: 551, Dt. 27-03-1999 నిబంధనలకు లోబడి యుండవలెను. | 500/- |

సం॥ **జి.మస్తానయ్య,** పంచాయితి కార్యదర్శి,
పాటూరు గ్రామ పంచాయితి, కోవూరు మం॥, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.


## కూలీలను పెంచండి



వరికుంటపాడు, ఏప్రేల్19, ప్రభాతవార్తఃజాతీయ ఉపాదిహామీ పదకంలో పనిచేసే కూలీలను ఎక్కువమంది పనిచేసేలా చూడాలని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్తానిక స్త్రీశక్తి భవన్‌లో ఉపాదిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగ ఎం.పి.డి.ఒ మాట్లాడుతు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కూలీలకు పనులు కల్పించాలని అలాగే 272 రూపాయల వేతనం అందేల కొలతల ప్రకారం పనులు చేయించాలన్నారు. అలాగే సమావేశానికి హాజరు కాని వారికి మెమోలు అందజేయనున్నట్లు తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతిరోజు పనిప్రదేశానికి వెళ్ళి పనులు పరిశీలించాలని సూసించారుఎన్.ఎమ్.ఎమ్.ఎస యాప్‌నందు తప్పనిసరిగ ఫొటోలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈసందర్బంగ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆదార్ మాపింగ్ జరిగిన కొంతమందికి పనులు కల్పించలేక పోతున్నామని ఎం.పి.డి.ఒ దృష్టికి తీసుకురాగ ఈవిషయాన్ని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. అలాగే తమ వేతన బకాయిలు చెల్లించాలని ఎఫ్.ఎలు ఎం.పి.డి.ఒను కోరారు. ఈకార్యక్రమంలో ఈ.సి హజరత్‌నాయక్, టి.ఎ మూర్తి, సి.ఒ విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పినాకిని రాజు రచించిన గరళంపై యువగరళం పాట ఆడియో విడుదల




**నెల్లూరు, ఏప్రేల్19, ప్రభాతవార్తః**యువకవి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె మురళీ మోహన్‌రాజు రచించిన గరళంపై యువ గరళం పాట ఆడియో సి.డిని తెలుగుదేశంపార్టి నాయకులు బుధవారం విడుదల చేశారు. బి.సి ఐక్యకార్యచరణ రౌండ్‌టేబుల్ సమావేశం సందర్బంగ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని బుధవారం నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ నందు ఈఆడియో సి.డిని టి.డి.పి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర సంయుక్తంగవిడుదల చేశారు. ఈసందర్బంగ తెలుగుదేశంపార్టీకి ఎంతో అద్బుతమైన పాటను రచించిన యువ కవి కె మురళీమోహన్‌రాజుకు ప్రత్యేకంగ అభినందించి సన్మానించారు. ఈపాటకు ఎన్.ఆర్ చైతన్యకుమార్ సంగీతం అందించగ డి.నవీన్ గాయకులుగ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో బి.సి సాధికార బట్రాజు రాష్ట్ర కన్వీనర్ ప్రత్తిగడుపు ప్రసన్నాంజనేయులరాజు, నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, రాజంపేట జిల్లాల తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నా రు. పాట ఆడియో క్యాసెట్‌ను ప్రదర్శించగ ప్రతి వక్కరు పాటవిని ఆకర్షితులై యువకవి మురళీమోహన్‌రాజుకు సభికులు కరతాళద్వనులతో అభినందనలు వ్యక్తంచేశారు.

## సామాన్యులపై మోయలేని భారం




**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై బారం మోపడంలో పోటీ పడుతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి. శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని పలు ప్రాంతాల్లో వామపక్ష పార్టీల ఆశ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతటా ఒకే పన్ను విధానం అని చెప్పిన ప్రదానమంత్రి జీఎస్‌టీ పరిధిలోని డీజిల్, పెట్రోల్ ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఆకాశాన్నంటుతున్నాయన్నారు. 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 1150 రూపాయలకు పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అభివృద్ధి పథకాల పేరుతో ఆంధ్రప్రదేశ్ రుణాంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. వామపక్ష నాయకలు శేషయ్య, రమణయ్య, బాబు, బుజ్జయ్య, య స్థాని, మున్వర్, వెంకటేష్, సురేష్, పెంచలమ్మ, హసీనా, తదితరులు ఉన్నారు.

## రెండు నెలల్లో నాడు-నేడు పనులు పూర్తికావాలి



**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 32 పాఠశాలల్లో నాడు-నేడు పథకం కింద అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఈ పనులన్నీ రెండు నెలల్లో పూర్తయ్యేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కోవూరు మండలంలోని 32 పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో నాడు-నేడు పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కోవూరు మండలానికి సంబంధించి ఒక కోటి 30 లక్షల రూపాయలు నిధులు పాఠశాలల ఖాతాలో ఉన్నాయని, ఈ నిధులు ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తయ్యేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. ఈ విషయంలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం చూపకుండా పనులు వేగవంతం చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల ప్రగతిపై ఎస్ఎస్ఏ ఏఈ ప్రవీణ్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, తదితరులు ఉన్నారు.

## ముస్లింలకు వైసిపి మండల కన్వీనర్ సహారి విందు



**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట జామియా మసీదులో బుధవారం ఉదయం ముస్లింలకు వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు సహారి విందు ఏర్పాటు చేశారని మైనార్టీ నేత ఎస్.కె.సమీవుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో సమీవుల్లాతో పాటు సిరాజ్, ముతహర్, రఫీ, ఆలీంబాషా, తదితరులు పాల్గొన్నారు.

## చతీస్‌ఘడ్ మహిళను ఆదరణ కేంద్రానికి అప్పజెప్పిన కొడవలూరు ఎస్ఐ



**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి చతీస్‌ఘడ్ నుంచి తప్పిపోయిన మతిస్థిమితం లేని 35 సంవత్సరాల పూజితాను కొడవలూరు ఎస్ఐ బుధవారం అప్పగించారని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. ఆమె వద్ద లభించిన ఆదారాలతో చతీస్‌ఘడ్‌లోని వారి బంధువులకు సమాచారం అందించారని అప్పటి వరకు ఆయన ఆదేశాలతో పునరావాసం కల్పించినట్లు సింహాద్రిరావు తెలిపారు.

## నిరుపేద దూదేకుల కులస్తులకు రంజాన్ తోఫా పంపిణీ



**కావలి రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని నిరుపేద దూదేకుల కులస్తులకు కావలి నూర్‌బాషా దూదేకుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం 30 కుటుంబాలకు రంజాన్ తోఫా బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సంఘం కావలి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె. చాంద్ బాషా, అధ్యక్షులు ఎస్.కె.ఖలీల్, మహిళా అధ్యక్షురాలు ఖాదర్‌బీ, ప్రచార కార్యదర్శి ఎస్.కె.షాన్‌వాజ్ తదితరులు మాట్లాడారు. నూర్‌బాషా దూదేకుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా అండగా నిలిచామన్నారు. సంఘం ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఖబరస్తాన్‌కు కూడా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్బంగా సంఘంలోని నిరుపేద దూదేకుల కులస్తులు 30 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా రంజాన్ తోఫా అందజేశామన్నారు. దూదేకుల కులస్తులకు అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా దూదేకుల సంఘం నేతలు పార్దు, మస్తాన్, కాళే మస్తాన్, రఫీ, అహ్మద్‌బాషా, నన్నెమ్మ, సంఘ నేతలు పాల్గొన్నారు.

## పేదప్రజానీకంబాగు, సంక్షేమంకోసం తిరిగి జగనన్ననే సి.ఎంగా చేసుకుందాం



**జలదంకి, ఏప్రేల్19, ప్రభాతవార్తః**రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన నాటి నుండి పేదప్రజలబాగు, అభివృద్ధి, సంక్షేమపదకాలే ఊపిరి గా అమలుచేస్తూ అన్నివార్గల వారి ఆరాధ్యులుగా కొనియాడబడుతున్న జగనన్ననే తిరిగి సి.ఎంగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని కావలి మాజీ శాసనసభ్యుడు, రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రేస్‌పార్టీ రాజకీయ సలహాకమిటి సభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి పేర్కొన్నారు. జలదంకి మండలంలోని జలదంకి, బ్రాహ్మణక్రాకమేజర్ పంచాయతీలలో బుధవారం జగనన్నే మాభవిషత్, మానమ్మకం నీవేజగనన్న కార్యక్రమం వంటేరు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బంగ ఆయన మాట్టాడుతు గత ఎన్నికల్లో మండలంలో ఎనిమిదివేల పైచిలుకు మెజారిటి వచ్చిందని ఈసారి పదివేలు దాటాలన్నదే లక్ష్యమని హర్షద్వానాల మద్య ప్రకటించారు. ఉదయగిరి నియోజకవర్గంలో అదిస్తానం ఎవరిని నియమించినా అందరం ఐఖ్యంగ పనిచేస్తామని అన్నారు. కుల, మతాల కతీతంగ అర్హతే ప్రామాణికంగ అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలను అందిస్తున్నారన్నారు. అనంతరం ప్రతి గడపకు తిరిగారు. అందరిని పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాల ఫలాలగూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి జగనన్న స్టిక్కర్లను అంటించారు. అంతకుముందు జలదంకి పొలిమేర్లలో పార్టీనేతలు ఇస్తామదన్ మోహన్‌రెడ్డి, కొర్సిపాటి రామిరెడ్డి, ఎస్.వి శేషారెడ్డి ఆద్వర్యంలో వంటేరుకు ఘనస్వాగతం పలికారు. స్తానిక పోలేరమ్మ గుడిలో పూజలుచేసి 101 టెంకాయలు కొట్టారు. అక్కడనుంచి బైక్ ర్యాలి బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఏర్పాటుచేసివున్న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. బారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హరిజనవాడలో సచివాలయాల మండల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మతో కలసి ఇంటింటికి తిరిగారు. అందరిని ఆప్యాయంగ పలకరించారు. అనంతరం ఆయన స్వంత పంచాయతీ బ్రాహ్మణక్రాకలో నాయకులు కార్యకర్తలు ఎదురేగి పూలమాలలతో సత్కరించి బొకేలు అందజేశారు. మేళ తాళాలు డి.జెసౌండ్సుతో ముందుకుసాగారు. గిరిజన కాలనీలో అందరిని అక్కునచేర్చుకున్నారు. పేరు, పేరున పలకరించి ఆప్యాయతను చాటుకున్నారు. తమనేత రాకతో గిరిజన కాలనీ వాసులు ఆనంద పరవశమయ్యారు. జగనన్నే మన భవషత్ అని వివరించారు. మద్యాహ్నవేళ అన్నదానం చేశారు. మండల వైస్ ఎం.పి.పి పాలవల్లి మాలకొండారెడ్డి, జట్.పి.టి.సి శివలీలమ్మ, సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి ,నేతలు గుర్రం జగ్గయ్య, వంటేరు లక్ష్మీనరసారెడ్డి, డాకా గోపాల్‌రెడ్డి, కొత్తపాళెం మస్తా న్‌రెడ్డి, వేములపాడు సర్పంచ్ బి.వి కృష్ణారెడ్డి, గుమ్మిడి రమేష్, దామెర్ల దేవదాసు, గోవర్ధనరెడ్డి, గొట్టిగుండాల మధవరెడ్డి సర్పంచ్ సుధాకర్, తిమ్మసముద్రం సర్పంచ్ రావి.ప్రసాద్, తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చెంనాయుడుకి స్వాగతం పలికిన కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు ఏప్రిల్ 19, ప్రభాతవార్త-వైద్యం** నగరంలో జరిగిన బీసీ ఐక్య కార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెంనాయుడుని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. నగరానికి చెందని పలువురు నేతలను ఆయన కింజెరపుకి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల.మధు, పిట్టి.సత్యనాగేశ్వరరావు, కువ్వారపు.బాలాజీ, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, అన్నంగి.ప్రసాద్ సుభాన్‌బాషాలు పాల్గొన్నారు.

## త్వరలో జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్‌తో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు



**బిట్రగుంట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో త్వరలో ప్రారంభించనున్న షిపింగ్ హార్బర్ ప్రారంభం సందర్భంగా ఈ ప్రాంత మత్స్యకారుల జీవితాలలో కొత్త వెలుగులు రానున్నాయని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జువ్వలదిన్నె గ్రామంలో బుధవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం 106 రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షిపింగ్ హార్బర్ పూర్తి కావస్తుందని వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిచే దీనిని ప్రారంభించాలని సంకల్పించినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా జువ్వలదిన్నె నుండి తిప్ప జాతీయ రహదారి వరకు రవాణా సౌకర్యానికి ఆధునిక సౌకర్యాలతో రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా హామీలు, శిలాఫలకాలకే పరిమితం కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. జువ్వలదిన్నెలోని దళితవాడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు, ఏప్రిల్ 19ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఇప్పటికే వారి అభివృద్ధి కొరకు వినూత్న పథకలు ప్రవేశపెట్టడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంట, ఎన్ఎస్ఆర్ కాలనీ, పీఆర్ కాలనీ ప్రాంతాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర లోటు బడ్జెట్‌లో ఉన్నా ఇటీవల వైఎస్సార్ ఆసరా నిధులను పొదుపు గ్రూపుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వారు మరింతగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి రంగాలపై కూడా దృష్టి పెట్టేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు విజయలక్ష్మి, లక్ష్మీకుమారి, నేతలు చిరంజీవి, మల్లికార్జున, సచివలయ కన్వీనర్ ప్రసాద్, అంజన్‌రావు, శివకుమార్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, వెంకటేశ్వర్లురెడ్డి, ప్రసాద్, ట్రాన్స్‌కో డీఈ సతీష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అంటరానితనంపై పోరాడిన మహనీయుడు గౌతు లచ్చన్న



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న అని టిడిపి నేతలు కొనియాడారు. కావలి జాతీయ రహదారిపై టిటిడి కళ్యాణమండపం వద్ద వున్న గౌతులచ్చన్న విగ్రహం వద్ద టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు బుధవారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని అందరు చూస్తుండగానే తన విలువైన దుస్తుల్ని అగ్నికి ఆహుతి చేశాడన్నారు. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కల్పించారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పోరాడారన్నారు. మన దేశంలో సర్దార్లు అంటే ఇద్దరేనన్నారు. ఒకరు సర్దార్ వల్లభాయిపటేల్, ఇంకొకరు సర్దార్ గౌతులచ్చన్న అని తెలిపారు. ప్రజల హృదయాలలో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఉప్పాల వెంకట్రావు, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, తుళ్ళూరు మల్లికార్జున, మోర్ల సురేష్‌గౌడ్, బొట్లగుంట శ్రీహరినాయుడు, పోతుగంటి శ్రీకాంత్, జంపాని శ్రీనివాసులు, తుళ్ళూరు సుధాకర్, ఉప్పాల మాలకొండయ్య, గొట్టిపాటి కొండపనాయుడు,తటవర్తి వాసు, కొల్లూరు అశ్విని, పద్మ, కట్టమూరు శ్రీదేవి, మీరాబి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు కారుపైదాడికి యత్నం



**అనంతసాగరం, ఏప్రిల్19ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి సమయంలో కారుపై పెట్రోల్ పోసి దగ్ధం చేసే ప్రయత్నం చేసిన సంఘటన అనంతసాగరం మండలం కొత్తపల్లి వడ్డిపాళెంలో చోటుచేసుకుంది. బాధితుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ రాత్రి నిద్ర సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బయట పార్క్ చేసిన కారుపై పెట్రోల్‌పోసి దగ్ధం చేసే ప్రయత్నం చేశారన్నారు. ఇదివరకు కూడా కారు అద్దాలు కూడా పగులకొట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతసాగరం ఎస్ఐ సంతోష్‌రెడ్డి వివరాల మేరకు గుర్తు తెలియని వ్యక్తులు చేసినట్లు ఆయన అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు.

## విశ్రాంత పశుసంవర్ధక శాఖ అధికారి కొండయ్యకు నివాళులర్పించిన బీద



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** కావలి పట్టణ క్రిస్టియన్‌పేట 5వ లైన్‌లో నివసిస్తున్న పశుసంవర్ధక శాఖ విశ్రాంత సహాయ డైరెక్టర్ బంకా కొండయ్య యాదవ్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు బుధవారం కొండయ్య నివాసానికి వెళ్లారు. కొండయ్య మృతదేహాన్ని సందర్శించి పుష్పమాల వుంచి నివాళులర్పించారు. అనంతరం బీద మస్తాన్‌రావు మాట్లాడారు. విధి నిర్వహణలో పశుసంవర్ధక శాఖలో కొండయ్య మంచి గుర్తింపు పొంది రిటైర్ అయ్యారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోనిబ్బరం ఇవ్వాలని తెలిపారు. బీద వెంట మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నెల్లూరు సిటీ,ఏప్రిల్19,ప్రభాతవార్త** నెల్లూరు సిటీ39,45వ డివిజన్‌లో రోడ్లు,డ్రైన్లు నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు 20లక్షల రూపాయల మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలనుపరిష్కరించడంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. 39,45వ డివిజన్లో రోడ్లు,డ్రైన్లు,మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాన చేశామని,ఈ పనులన్నీ 20రోజుల్లోనే పూర్తి చేస్తామన్నారు. తమ దృష్టికివచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతామన్నారు. జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వాగులేటి ప్రసన్న,స్థానిక వైసీపీ నేత మాలికల సునీల్,నూనె ప్రసాద్,మల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ముందున్న లక్ష్యం



**నెల్లూరు సిటీ,ఏప్రిల్19,ప్రభాతవార్త** ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరంలో 8వ డివిజన్ నవాబుపేట,బుజ్జమ్మతోట,తదితరప్రాంతాలలో గడపగడపకు మనప్రభుత్వం 108వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరి స్తూ, స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ అభివృద్ధి చేస్తాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామనితెలిపారు. సిటీ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని యుద్ధ ప్రతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. తాము చేసిన అభివృద్ధిని త్వరలోనే ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొగళ్ళపల్లి కామాక్షిదేవి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిపేరుతో కామాక్షితాయి సన్నిధిలో పూజలు



**బుచ్చి ఏప్రిల్ 19 ప్రభాతవార్త** రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా జొన్నవాడ కామాక్షితాయి సన్నిదిలో ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతృత్వానికి నిర్వచనం,మంచి మనస్సున రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారికి ఎల్లవేళలా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు చైర్మన్ తెలిపారు.

## నేకునాంపురంలో జగనన్నే మన భవిష్యత్



**వలేటివారిపాలెం ఏప్రిల్ 19, ప్రభాతవార్త** వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలువు మేరకు మండలంలోని నేకునాం పురంలో స్దానిక ఎమ్మెల్యే ఎం.మ హీధర్‌రెడ్డి నేతృత్వంలో స్దానిక సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మగోవిందయ్య ఆధ్వ ర్యం లో బుధవారం "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని" నిర్వహించారు. స్దానిక ప్రజాప్రతినిధులు వాలం టీర్లు, గృహసార ధులు నిర్వహిం చారు ఎస్సీ,బీసీ కాలనీ ల్లోనే ఇంటింటికి తిరిగారు. ప్రభుత్వ పథకాల అమలు గురించి వివ రించారు. మిస్సడ్ కాల్ ద్వారా ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాయిస్ వినిపించారు. ఆయా కుటుం బీ కులు అనుమతితో అవ కాశమున్న ఇండ్లకు జగనన్న స్టిక్కర్లు అంటిస్తున్నారు. దళిత నేత మద్దాళి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన జగనన్న వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇందుకు నిదర్శ నమే ఈ నాలుగేళ్ల సంక్షేమ పాలన అన్నారు. వైసీపీ నేతలు తోకల నరసింహారావు,కల్లూరి శ్రీనివాసరా వు,వేణుతదితరులు పాల్గొన్నారు.

## గడపగపడపై సమీక్ష

**చేజర్ల,ఏప్రిల్19ప్రభాతవార్త:** చేజర్ల మండలం యనమదలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఎంపిడిఓ ఎన్.విజయలలిత బుధవారం సమీక్షనిర్వహించారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వంపై గ్రామానికి రానుండడంతో గ్రామంలోని సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమీక్షించారు .

## ఘనంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి జన్మదిన వేడుకలు



**బుచ్చి ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాలెం బస్టాండ్ సెంటర్‌లో రాజ్యసభ స భ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్ర మం పంచేడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ప్రసాద్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించా రు. ప్రయాణికుల సౌకర్యార్ధం మజ్జిగ,మంచి నీళ్ల చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్య మానికి ముఖ్య అతిధులుగా సిఐ దశరదరామారావు,ఎస్ వీరప్రతాప్ వ్యవ హారిం చారు. చలివేంద్రా న్ని సిఐ ప్రారంబించారు. మొదటగా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆయన జ న్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డిపేరుతో వేసవి సమయంలో మజ్జిగ,మంచినీళ్ళు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రసాద్‌రెడ్డిని అభినం దించారు. ఈకార్యక్రమంలో భాగంగా కేకున్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నా యకులు మండల కోఆప్షన్ సభ్యులు చిన్నాల్లాబక్షు,చెల్లాయపాళెం వెంకయ్య, మురళీ, పవన్,జైసూ ర్య,బాస్కర్,రమణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అచ్చంనాయుడిని సన్మానించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు ఏప్రిల్ 19, ప్రభాతవార్త–వైద్యం** బీసీ ఐక్య కార్యాచరణ సమావేశానికి నెల్లూరుకి విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడుని హోటల్ డిఆర్లో ఉత్తంలో కలిసి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్‌అజీజ్ అయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అచ్చంనాయుడు యనమల రామకృషుడు,కొల్లు రవీంద్ర ఎమ్మెల్సీ దువ్వూరు రామారావులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జెని రమణ య్య, జెడ్.శివప్రసాద్,గంజాం రాఘవేంద్ర,మావిడాల మధు,దొడ్డపనేని రాజానాయుడు,కత్తిరి శ్రీనివాసులు,కత్తిర రేవతి,సాబీర్‌ఖాన్,శ్రీకుర్తి రవీంద్రబాబు,పిట్టి సత్యనారాయణ,పనబాక భూలక్ష్మీ,కమ్మ కళా ్యణి,ఖా ధర్‌బాషా,అన్నంగి ప్రసాద్,మన్నెం పెంచలనాయుడు,శ్రీదేవి సుశీలమ్మ,కనపర్తి గంగాధర్,బొమ్మి సురేంద్ర, సారంగిగుండయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయంలో మండల అభిషేక మహోత్సవం



**ఉలవపాడు,ఏప్రిల్19,ప్రభాతవార్త** మండలంలోని కరేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల అభిషేక మహోత్స వం ఘనంగా నిర్వహిం చారు .మహిళలు 108 కలశాలతో అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 6గంటలకు వేద పండితుల శాంతి కళ్యాణ మహోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రా వు,కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## నాలుగేళ్ళలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

**వింజమూరు,ఏప్రిల్19ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం లో గడిచిన నాలుగేళ్ళలో వైఎస్ఆర్‌సిపి హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. బుధవారం సెల్ఫీచాలెంజ్‌లో భాగంగా టిడిపి హయాంలో జరిగిన ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలకు తెలిపేందుకు మండలంలోని చాకలికొండ, జనార్ధనపురం, గోళ్ళవారిపల్లి, బత్తినవారిపల్లి , కాటేపల్లి తదితర ప్రాంతాల్లో బొల్లినేని స్థానిక నేతలతో కలసి విస్తృతంగా పర్యటించారు. టిడిపి పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉండి చేపట్టిన అభివృద్ధి పనులను సెల్ఫీ చాలెంజ్‌ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్ళేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నా మన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధికి వరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వింజమూరులో నాలుగున్నరకోట్ల రూపాయలతో 30పడకల ఆసుపత్రి నిర్మాణం, 6కోట్ల తో మోటచింతలపాళెం వద్ద 132కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం, 5.5కోట్లతో మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం, 1.5కోట్లతో మలపరాజువాగు బ్రిడ్జ్ నిర్మాణం, కొండాపురం మండలంలో కామధేను ప్రాజెక్ట్, ఎన్‌టిఆర్ సుజల స్రవంతి, కనీవినీ ఎరుగని రీతిలో అన్ని గ్రామాల్లో సిసిరోడ్ల నిర్మాణాలు, అంగన్‌వాడీ భవనాలు , వ్యవసాయ శాఖ కార్యాలయాలు, ఫైబర్ చెక్‌డ్యామ్‌లు , ప్రస్తుతం జరుగుతున్న కావలి–సీతారామపురం 167జాతీయ రహదారి నిర్మాణం పనులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేశామన్నారు. నేడు ప్రభుత్వ పరిపాలనలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్‌బికె కేంద్రాలు, సచివాలయనిర్మాణాలను అభివృద్ధి పనులుగా చెప్పుకుంటూ జబ్బలు చరుచుకుంటున్నారన్నారు. ప్రజలందరూ ఎవరి ప్రభుత్వ పాలనలో ఈప్రాంతం అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసన్నారు. మండలంలో జనార్ధనపురం గ్రామం ఎలాంటి రవాణా సౌకర్యాలు లేకుండా ఉన్న చిన్న పంచాయతీ ప్రజలకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి చాకలికొండ నుండి జనార్ధనపురం వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టడంతో నేడు ఆ ప్రాంత ప్రజలు సౌకర్యవంతంగా ఉన్నారు . ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు, ఏరియా క్లస్టర్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఏగినేని శ్రీనివాసులు, పాములపాటి మాల్యాద్రి, పేరేచర్ల సుబ్బారావు, ఊచా మధు, పూసల వెంగపనాయుడు, చంద్రమౌళి, దుద్దుకుంట శ్రీనివాసులు, చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 19, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని జన్నత్ హుస్సేన్ నగర్‌లో ఉన్న మస్జిద్–ఏ–మదీన మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారితోపాటు షంషుద్దీన్, షఫీ, రఫీ, నజీర్, యూసఫ్, అన్వర్, స్థానిక నాయకులు రామ్‌మోహన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కడిమి.సుధాకర్, శివయ్య, గూడూరు.నారాయణ, రాచూరు.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా వేసిన టిడిపి శిలాఫలకాల్ని వెంటనే తొలగించాలి



**కావలి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** కావలి పట్టణంలో అభివృద్ధి చేయకుండా మొక్కుబడిగా వేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు, వైసిపి నేతలకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కావలి వైకుంఠపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికలలో చివరి నిమిషంలో టిడిపి నేతలు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారన్నారు. అందుచేత ఈ మొక్కుబడి టిడిపి శిలాఫలకాల్ని తొలగించేస్తున్నామని హెచ్చరికలు చేశారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలు విస్మరించారన్నారు. జనాల్లోకి తాము వెళ్తున్నా మన్నారు. అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. టిడిపి నేతలు జనంలోకి వస్తే ప్రజలు బాదుడే బాదుడు చేస్తారని హెచ్చరించారు. జగనన్న పాలనలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామన్నారు. రామాయపట్నం, జువ్వలదిన్నె హార్బర్‌లకు శంఖుస్థాపన శిలాఫలకాలు వేసి పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఒక నెలలో జువ్వలదిన్నె హార్బర్ సియం ప్రారంభిస్తారన్నారు. కావలి నియోజకవర్గంలో, పట్టణంలో అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. టిడిపి చంద్రబాబు లాగా మోసపు మాటలు చెప్పడం లేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 106 రోజు తిరుగుతున్నామన్నారు. జగనన్న మూడేళ్ళ పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కలికి శ్రీనివాసులురెడ్డి, ఏగూరు చినపుల్లయ్య, తిరివీధి ప్రసాద్, పరుసు మాల్యాద్రి, కనమర్లపూడి వెంకటనారాయణ, గుడ్లూరు మాల్యాద్రి,వడ్లమూడి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వైసిపి నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఊరివేసుకోని మహిళ మృతి

**వెకటాచలం ఏప్రిల్ 19 ప్రభాతవార్త** ఊరి వేసుకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని కనుపూరు పంచాయతీలోని హరుందీతివాడలో బుదవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు మేరకు భార్య భర్తలు మద్య వివాదాలు రావడంతో మృతురాలు ఆదిలక్ష్మి అనేక మార్లు పుట్టింటికి వెళ్లింది. దీంతో కుటుంబ సభ్యులు మళ్లీ భర్త వద్ద కాపురానికి పంపినారు. భర్త నిత్య మద్యం సేవించి ఆదిలక్ష్మిని మానసికంగా ఇబ్బంది పెట్టడంతో మన స్దాపానికి గురైన ఆదిలక్ష్మి తన ఇంటిలో ఊరువేసుకోని మృతి చెందినది దీంతో వెంకటాచలం సిఐ గంగాదర్ కేసు నమోదు చేసి మృత దేహన్ని శవ పంచాన నిమిత్తం నెల్లూరు ప్రభుత్వసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గోన్న సోమిరెడ్డి



వెంకటాచలం ఏప్రిల్ 19 ప్రభాతవార్త రం జాన్ మాసం సందర్భంగా ము స్లీం సోదరులు ఏర్పాటు చేసిన విస్తార్ విందులో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి బుదవారం పా ల్గోన్నా రు. ముందుగా దర్గాలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ముస్లీం సోదరులు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సోమిరెడ్డి మాట్లడుతూ టిడపి ప్రభుత్వ హయంలో రంజాన్ సందర్భంగా రంజా న్‌తోపు వంటి అనేక కార్యక్రములు ఏర్పాటు చేశామన్నారు. అలాంటి కార్యక్రములను ప్రస్తుతం ప్రభుత్వ నిలు పుదల చేయటం దారుణమాన్నరు. మైనార్టీ సంక్షేమా కోసం అనేక పదకాలకు శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. మండల అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, రాదాకృష్ణనా యుడు, శ్రీనివాసలు నాయడు, నాగా ర్జున్‌రెడ్డి రమేష్‌నాయడు,ఖ్యాయంఖాన్, తదితరులు పాల్గోన్నారు.

## మానమ్మకం నువ్వే జగన్‌కు 29వరకు పెంపు

**అనంతసాగరం,ఏప్రిల్19ప్రభాతవార్త:** మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం 29వ తేదీ వరకు రాష్ట్రం పొడిగించినట్లు మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 90శాతం మానమ్మకం నువ్వే జగన్ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. గృహసారధులు, వాలంటీర్లు గ్రామ సచివాలయం కన్వీనర్లు ఇంటి వద్దకే వెళ్ళి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారని విశేషస్పందన లభించిందన్నారు. మానమ్మకం నువ్వే జగన్‌కు కృషిచేస్తున్న వాలంటీర్లకు, గృహసారధులకు, సచివాలయ కన్వీనర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.